# ఓరి మగడా! వయ్యారి మగడా!

ఓరి మగడా! వయ్యారి మగడా
నా ఏలుపడే పాటుసూడు ఓరి మగడా
గొట్లూరు సెరువు కింద ఓరి మగడా
నేను వరిమడి నాటబోతి ఓరి మగడా ||ఓరి||

వరిమడి నాటబోతి ఓరి మగడా
నేను గెనుం వార మునుం పడితి ఓరి మగడా
గెనుం వార మునుం పడితె ఓరి మగడా
నన్నెండ్రకాయ తేలు గుట్టె ఓరి మగడా ||ఓరి||

ఎండ్రకాయ తేలు గుట్టె ఓరి మగడా
నాకు ఒళ్ళు సర్తుబోసినాది ఓరి మగడా
నాకు ఉలవపిండి పట్టెయ్యి ఓరి మగడా
నువ్వు రాత్రంత మేలుకోర ఓరి మగడా ||ఓరి||

నాకు వరికూడు వండిపెట్టర ఓరి మగడా
నువ్వు రాగిసంగటి పొంకోర ఓరి మగడా
నాకు గోదుం రొట్టెలు కాల్సి పెట్ర ఓరి మగడా
నువ్వు జొన్నరొట్టెలు పొంకోర ఓరి మగడా ||ఓరి||



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నేను ఉంటానా పోతానా ఓరి మగడా
నన్ను ఉయ్యాలలూపించు ఓరి మగడా
నేను సస్తానా బతుకుతానా ఓరి మగడా
నాకు సంది బిందె జేయించు ఓరి మగడా ||ఓరి||

నన్నిష్టం జూసే మగనివైతె ఓరి మగడా
నన్నిసనకర్ర తిసర్రాద ఓరి మగడా
నువ్వు కోరుకున్న మగనివైతె ఓరి మగడా
నాకు కోన్నిగోసి పెట్టరాద ఓరి మగడా ||ఓరి||

నువ్వు సేసుకున్న మగనివైతె ఓరి మగడా
నాకు శాపలొండి పెట్టరాద ఓరి మగడా
నువ్వు అక్కరగల్ల మగనివైతె ఓరి మగడా
నన్ను ఆసపట్ల కంపరాద ఓరి మగడా ||ఓరి||

www.maganti.org

ఈ జానపదం రాయలసీమలో కలుపులు తీసేటప్పుడు పాడేది అట.

Keywords: kalupu pATa, rAyalaseema jAnapada sAhityam, rAyalasIma jAnapadam, kalupu pATalu



PDF created with pdfFactory trial version www.pdffactory.com